నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
శనివారం
24 । మే 2025

# పుష్కర భక్తులకు పులిహోర ప్యాకెట్ ల పంపిణీ



**కాటారం,మే 23 నవభూమి ప్రతినిధి:**తెలంగాణా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు ల ఆదేశాల మేరకు సరస్వతి పుష్కర భక్తులకు శుక్రవారం రోజున పులిహోర ప్యాకెట్ లు,వాటర్ బాటిల్స్ పంపిణి చేసారు.మంథని నియోజక వర్గం లోని కాటారం మండల కేంద్రంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకుడు తెప్పల దేవేందర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో సుమారు 500 మంది పుష్కర స్నానానికి వెళ్తున్న భక్తులకు పులిహోర ప్యాకెట్ లు,వాటర్ బాటిల్స్ పంపిణి చేసారు.అలాగే ఈ కార్యక్రమం మరో మూడు రోజులు కొనసాగు తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,అంగోతు సుగుణ, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,చీమల సందీప్,అంగజాల అశోక్,కొట్టె ప్రభాకర్,కొట్టె శ్రీహరి, మొగిలి రాజ్ కుమార్ యాదవ్,తెప్పెల నరేష్, ఆత్మకూరి కుమార్,కుంభం రమేష్ రెడ్డి,కామిడి వెంకట్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల సారధి భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ)

### సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-** ప్రజల పక్షాన నిలిచి నిరంతర పోరాటం భారత కమ్యూనిస్టు పార్టీ చేస్తుందని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రాజీవ్ నగర్ 22 వ వార్డు కమిటీ సమావేశం వాడపల్లి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహాసభల ద్వారా సిపిఐ పార్టీని బలోపేతం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈనెల 25 న ఆదివారం కామ్రేడ్ ధర్మభిక్షం భవన్ సిపిఐ ఆఫీస్ నందు సూర్యాపేట పట్టణ 4 వ మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె వి ఎల్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రాజీవ్ నగర్ లోని 22వ వార్డు కమిటీ 16 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రెండవసారి వార్డు కార్యదర్శిగా పెంద్ర కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, పెంద్ర కృష్ణ, వాడపల్లి గోపి, వెంకన్న, పెంద్ర నవీన్, బూర మురళి, పెంద్రాల వెంకన్న, శీను తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ కుటుంబానికి పిఆర్టియు చేయూత



**కాటారం,మే 23 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలోని దామెరకుంట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు క్రీస్తు శేషులు గౌడ సంతోష్ కుటుంబాన్ని పరామర్శించి,కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు.పిఆర్టియు సంక్షేమ నిధి నుండి ఒక లక్ష రూపాయలు,జిల్లా లోని ఉపాధ్యాయుల నుండి సేకరించిన విరాళాలు 70000/- మొత్తం 1,70,000/- రూపాయల చెక్కును ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా,జిల్లా అధ్యక్షులు శుభకర్ రెడ్డి,కిరణ్ కుమార్ ల సమక్షంలో కాటారం మండల శాఖ ఆధ్వర్యంలో సంతోష్ గారి భార్యకు చెక్కును అందజేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పిఆర్టియు కాటారం మండల శాఖ బాధ్యులు ఏ.రవీందర్,అనపర్తి తిరుపతి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర భక్తులకు ప్రతిరోజూ మహా అన్నదానం

**భూపాలపల్లి,మే 23 నవభూమి ప్రతినిధి:** భూపాలపల్లి మండల పరిధి లోని భూపాలపల్లి నుండి కాటారం వెల్లే జాతీయ రహదారి ప్రక్కన కమలాపూర్ ఎక్స్ రోడ్ వద్ద భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఉచిత భోజనం ఏర్పాటు చేసినట్లు కమలాపూర్ మాజీ సర్పంచ్ తోట సంతోష్ ఒక ప్రకటనలో తెలియ జేసారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా పుష్కరాలకు వెళ్లే భక్తులకు భోజనం ఉచితంగా అందిస్తున్నామని,కమలాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద కమలాపూర్ గ్రామపంచాయతీ సహకారంతో,సింగరేణి,ఫారెస్ట్,మునిసిపాలిటి, స్లోన్ కంటి ఆసుపత్రి వారి సహాయ సహకారంతో ఈ నెల 15 నుండి 26 వరకు ప్రతి రోజు ఉచిత భోజనం సుమారుగా ప్రతిరోజూ మూడు వేల మంది భక్తులకు కమలాపూర్ గ్రామ ప్రజల సేవతో సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తులకు,ఉచితంగా భోజనం అందిస్తున్నామని,మజ్జిగ,వడ,ఉప్మా ఉచితంగా 26 వ తేదీ వరకు అందివ్వడం జరుగుతుందని కమలాపూర్ మాజీ సర్పంచ్ తోట సంతోష్ తెలిపారు.కావున సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





### మూడు లక్షల మెట్రిక్ టన్నుల

# ధాన్యం కొనుగోలు

◆ 27 లోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తాం:జిల్లా కలెక్టర్ హనుమంతరావు








**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 23** శివ రెడ్డి గూడెం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు.మే 27 లోగా జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయి దాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.శుక్రవారం మండలంలోని జూలూరు, ముక్తాపూర్, రేవనపల్లి, శివ రెడ్డి గూడెం, దంతురు, జూబ్లీ గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో ధాన్యం కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎన్ని లారీలు వస్తున్నాయి ఎన్ని కావాల్సిన ఉన్నాయని ఆయన వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలను పూర్తి చేసామని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు పూర్తిచేసిన 48 గంటల లోపే రైతుల ఖాతాల్లోకి జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు రైతులకు 550 కోట్లకు పైగా డబ్బులు ఖాతాలో జమ చేస్తామని ఆయన అన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఇంకా 275 సెంటర్లలో సుమారు 40 వేలమెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని ఆయన తెలిపారు.త్వరగతగా ధాన్యం కొనుగోలు కేంద్ర పూర్తి చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. కాగా లారీల కొరత ఉన్నా నేపథ్యంలో పక్క జిల్లాలో సూర్యాపేట, నల్గొండలో ధాన్యం కొనుగోలు కావడంతో అక్కడి నుండి అదనంగా జిల్లాకు 60 లారీలను జిల్లా తెప్పించుకొని ప్రతి సెంటర్ కి నాలుగైదు లారీలను అదనంగా ఏర్పాటు చేసి అమాలీ కూడా అదనంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు పూర్తిచేసే దిశగా జిల్లా యంత్రాంగం అంతా పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు డిస్టిక్ మేనేజర్ హరికృష్ణ, డీఎస్ఓ రోజా, డిటిఎస్ బాలమని, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మారై వెంకట్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శైలజ, ఏపీఎం నీరజ,ఏఈఓ నరేష్, పిఏసిఎస్ సీఈవో బాల్రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు షీ టీం భరోసా, సైబర్ క్రైమ్‌పై అవగాహన



**మహబూబాబాద్ టౌన్ మే 23, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ పట్టణంలోని ఏకశిల హోలీ ఏంజెల్స్ స్కూల్ లో కొనసాగుతున్న ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు షీ టీం, భరోసా కేంద్రం, సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్ఐ సునంద, సైబర్ క్రైమ్ ఎస్ఐ కరుణాకర్ సంయుక్తంగా పాల్గొని, ఉపాధ్యాయులకు నేర నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ సునంద మాట్లాడుతూ, నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి సమాజంలో విద్యార్థులు క్రమశిక్షణ, మంచి నడవడికతో జాగ్రత్తగా ఉండటం ద్వారా నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. విద్యార్థులను నేర నివారణలో కీలక పాత్ర వహించేలా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భరోసా సెంట్రల్ కోఆర్డినేటర్ జోష్ణ, భరోసా స్టాఫ్ జయశ్రీ, రేణుక, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ, షీ టీం సిబ్బంది అరుణ, రమేష్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రమేష్ పాల్గొన్నారు. మహబూబాబాద్ ప్రభుత్వ పాఠశాలల హెడ్‌మాస్టర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరిగే అఘాయిత్యాలపై అవగాహన పొందారు.సైబర్ క్రైమ్ ఎస్ఐ కరుణాకర్ మాట్లాడుతూ, అమ్మాయిలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలపై వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నంబర్ 1930, ఎమర్జెన్సీ సేవల కోసం డయల్ 100 సంప్రదించాలని తెలిపారు. మహిళలు, విద్యార్థినులు అనుచిత ప్రవర్తన లేదా ఇబ్బందులు ఎదురైనప్పుడు షీ టీం మొబైల్ నంబర్ 8712656935 ద్వారా సమాచారం అందించాలని, ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, నేరస్తులకు కౌన్సెలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ పాఠశాలల్లో ర్యాగింగ్ చర్యలకు పాల్పడకుండా చూడాలని, విద్యార్థినులు సమస్యలు





ఎదుర్కొన్నప్పుడు షీ టీమ్‌ను సంప్రదించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. టి-సేఫ్ (ట్రావెల్ సేఫ్) యాప్ గురించి వివరిస్తూ, దీనిని ఉపయోగించి సురక్షితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం నేర నివారణలో విద్యార్థులు, ఉపాధ్యాయుల పాత్రను బలోపేతం చేసే దిశగా కీలకమైన చర్యగా నిలిచింది.

### గ్రామ పాలనా అధికారుల రాత పరీక్ష కట్టుదిట్టంగా

# నిర్వహించాలి:కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ టౌన్ మే 23, నవభూమి ప్రతినిధి:** ఈ నెల 25వ తేదీన జరగనున్న గ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మ చారీతో కలిసి సంబంధిత అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 25వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరగనుంది. జీపీఓల నియామకంలో భాగంగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు ఆప్షన్ల కింద అవకాశం కల్పించి 152 మంది ఈ పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు.పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మూత్రశాలలు, ఇతర మౌలిక వసతులను కల్పించాలని ఆయన ఆదేశించారు. అలాగే, వైద్య సిబ్బంది సరిపడా ఔషధాలతో కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలని, మాస్ కాపీయింగ్ కు ఆస్కారం ఇవ్వకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్షను జరిపించాలి. పరీక్ష కేంద్రంలో మొబైల్ ఫోన్లకు అనుమతి ఇవ్వడం లేదు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని కలెక్టర్ తెలిపారు.పరీక్ష ప్రశ్న పత్రాలను పటిష్ట భద్రత నడుమ పరీక్ష కేంద్రానికి చేరవేయాలని, జవాబు పత్రాలను నిర్దేశిత ప్రాంతాలకు పంపించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ. రవీందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్, మహబూబాబాద్ టౌన్ సి.ఐ పి. సర్వయ్య, కలెక్టరేట్ ఏ.వో పవన్ కుమార్, సి. సెక్షన్ సూపరిండెంట్ వినోద్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు





**కాటారం,మే 23 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని పలు ఆలయాలలో పెద్ద హనుమాన్ జయంతి వేడుకల ను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. కాటారం లోని భక్తాంజనేయ స్వామి ఆలయం, గారెపల్లి ఆంజనేయ స్వామి దేవాలయం, బొప్పారం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం, కొత్తపల్లి హనుమాన్ ఆలయం,గూడూరు లోని ఆంజనేయస్వామి దేవాలయం,రేగులగూడెం, దేవరాంపల్లి,చిదినపల్లి గ్రామాలలోని ఆంజనేయ స్వామి ఆలయాలలో గురువారం పెద్ద హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని హనుమాన్ విగ్రహానికి అభిషేకాలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలు,హనుమత్ హెూమం,చందన అభిషేకాలు నిర్వహించారు.చందనం వేసి తమల పాకుల తో స్వామి వారిని అలంకరించారు.రక రకాల పూల మాలలతో స్వామి వారికి అలంకరణ చేశారు.గారెల వడ లతో,అరటి పండ్లలో,తమల పాకుల తో,పూల మాలలతో స్వామి వారికి ప్రత్యేక అలంకరణలు చేసారు.కొన్ని దేవాలయాలలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు.వచ్చిన భక్తులకు ఆలయ పూజారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అంద జేశాడు.సాయంత్రం సమయంలో మండలంలోని హనుమాన్ దేవాలయాలలో భజనలు,సంకీర్తనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హనుమాన్ స్వాములు,గ్రామ ప్రజలు,మహిళలు, భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చి రొట్ట భూసారం పెంచడంలో దిట్ట

### మండల వ్యవసాయ అధికారి గడ్డం అనుష



**మహాముత్తారం మే 23 నవభూమి:** రాబోవు వానాకాలం 2025 సీజన్ కు గాను రాయితీ పై జీలుగ విత్తనాలు 50 క్వింటాల్లు మహాముతారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి గడ్డం అనుష అన్నారు. ఇట్టి పచ్చి రొట్ట జీలుగా విత్తనాలు కిలోకు మొత్తం ధర రూ.142.50, ప్రభుత్వ రాయితీ 71.25, రైతు వాట రూ. 71.25 ఉంటుందన్నారు. ఎకరానికి 12 కిలోల చొప్పున ఒక బస్తా(30%ఎస్త్రం%) రెండున్నర ఎకరాలకు సరిపోతుందన్నారు. వరి పంట, మిరప పంట వేసే రైతులు తప్పనిసరిగా ఈ పచ్చి రోట్ట విత్తనాలు తొలకరిలో దుక్కి దున్ని చల్లుకొని 45 రోజుల తర్వాత పూత దశలో భూమిలో కలియదున్నుకున్నచో భూమి సారవంతం కావడమే కాక పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. ఇట్టి జీలుగ విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ ప్రతితో మండల వ్యవసాయధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఒక బస్తా (30కిలోల) జీలుగ విత్తనాలు 2137.50 రూపాయలు, రెండున్నర ఎకరాలకు ఒక బస్తా చొప్పున ఇవ్వబడునని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యాత్రికులకు మహా అన్నదానం

**కాటారం,మే 23 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం లో అంగరంగ వైభవంగా జరుగుతున్న సరస్వతి పుష్కరాలకు వస్తున్నటువంటి భక్తుల కోసం తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పుష్కర భక్తుల కొరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.కాటారం మండల కేంద్రంలో శుక్రవారం రోజున పుష్కర భక్తులకు మహా అన్నదానం,పలు ప్రదేశాలలో పులిహోర ప్యాకెట్ లు,మంచినీటి సౌకర్యం,చలి వేంద్రాలు ఏర్పాటు చేశారు.ఉచిత బస్ కల్పించడంతో ప్రజలు పుష్కర స్నానానికి తరలి వెళ్తున్నారు.పుష్కర యాత్రికులు ఉచిత భోజనం చేసి అన్నదాత సుఖీభవ అంటూ దీవిస్తూ, సంతోషంగా వెళ్తున్నారు.



నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
గురువారం
06 । మార్చి 2025



## వీర్లపాలెం గంగమ్మ తల్లి దేవాలయంలో 25,26న జరిగే జాతరకు ఏర్పాట్లు పూర్తి

**మిర్యాలగూడ (దామరచర్ల), మే 23:-** దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న గంగమ్మ తల్లి దేవాలయం ఈనెల 25, 26న జరిగే జాతరకు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యింది .

ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి ఆనవాయితీగా జరిగే జాతర ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ అల్లం గంగరాజు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాలను పూర్తి చేశారు. గ్రామ పొలిమేరలో ప్రవేశం వద్ద వెలిసియున్న గంగమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా భక్తుల పూజలు అందుకుంటుంది. అమ్మవారికి ప్రతి రెండేళ్లకోసారి ఆనవాయితీగా జాతరను నిర్వహిస్తూ ఉంటారు. బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకుంటారు.

సాంప్రదాయ నృత్యాలతో జాతర నాడు అమ్మవారి ఊరేగింపు కన్నుల పండుగగా చేపడుతారు. జాతర సందర్భంగా గ్రామంలో పలు సంఘాలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

జాతరకు వీర్లపాలెం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తులు తరలిరానున్నారని భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ అల్లం గంగరాజు తెలిపారు.

## గురుకుల కళాశాల ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### సామాజిక సేవ యూత్ అధ్యక్షుడు రత్నం లక్ష్మణస్వామి



**మహాముత్తారం మే23 నవభూమి:** రాష్ట్రంలో 12 గురుకుల కళాశాలలను ఎత్తివేస్తున్నట్లుగా సమాచారం ఉందని తక్షణమే ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మహాముత్తారం సామాజిక సేవ యూత్ అధ్యక్షుడు రత్నం లక్ష్మణ స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కార్పొరేటు కళాశాలలకు దీటుగా గురుకుల కళాశాలలు పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నాయన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండల కేంద్రంలోని బాలికల గురుకుల కళాశాలను ఎత్తివేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. కాటారం డివిజన్ పరిధిలోని మారుమూల మండలాల విద్యార్థులకు తీరని నష్టం వాటిల్లుతుందని వెంటనే ఉపసంహరించుకోవాలని లక్ష్మణస్వామి అన్నారు.

## శాట్స్ ఆధ్వర్యంలో క్రీడా ప్రవేశాల ఎంపికలు

**మహబూబాబాద్ టౌన్, మే 23, నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా అకాడములు మరియు వసతి గృహాల్లో 2025-26 సంవత్సరానికి ప్రవేశాల కోసం ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి (ఎఫ్ఎసి) ఓ. జ్యోతి తెలిపారు. అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, సైక్లింగ్, రెజ్లింగ్, హాకీ, హ్యాండ్‌బాల్, వాలీబాల్ వంటి క్రీడల్లో బాలురు, బాలికలకు ఈ అవకాశాన్ని కల్పించనున్నారు. మహబూబాబాద్ జిల్లా నుండి అర్హులైన, ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అభ్యర్థులు ఉదయం 7 గంటలకు ఎంపిక ప్రదేశానికి హాజరుకావాలి. అభ్యర్థులు స్టడీ సర్టిఫికెట్, పుట్టిన తేది ధృవీకరణ పత్రం (ఎంఆర్ఓ లేదా పంచాయతీ లేదా పట్టణ సంస్థల ద్వారా జారీ చేయబడినది), ఆధార్ కార్డు లేదా నివాస ఆధార పత్రం, క్రీడా ధృవీకరణ పత్రాలు, పది పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో హాజరుకావలసి ఉంటుంది. ఎంపికలు జరగనున్న ప్రదేశాలు, తేదీలు ఈ విధంగా ఉన్నాయి: వాలీబాల్ అకాడమీ, సిద్దిపేట జిల్లా %-% జూన్ 1బీ సైక్లింగ్ మరియు రెజ్లింగ్ అకాడమీ, ఓయూ క్యాంపస్, హైదరాబాద్ %-% జూన్ 10, 11బీ ప్రాంతీయ క్రీడా వసతి గృహం, హన్మకొండ (అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, హ్యాండ్‌బాల్) %-% జూన్ 10, 11బీ వాలీబాల్ అకాడమీ, సరూర్‌నగర్ స్టేడియం, హైదరాబాద్ %-% జూన్ 10బీ వాలీబాల్ అకాడమీ, మినీ స్టేడియం, రాజన్న సిరిసిల్ల జిల్లా %-% జూన్ 10బీ హాకీ అకాడమీ, వనపర్తి %-% డా. బాలకృష్ణయ్య మినీ స్టేడియం, వనపర్తి %-% జూన్ 12బీ అథ్లెటిక్స్ అకాడమీ, ఖమ్మం (డిఎస్ఎ) %-% జూన్ 12బీ వాలీబాల్ అకాడమీ, మెయిన్ స్టేడియం గ్రౌండ్, మహబూబ్‌నగర్ జిల్లా %-% జూన్ 12,13. ఆసక్తి గల విద్యార్థులు తమ అభ్యర్థిత్వాన్ని నిరూపించే అవసరమైన పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించాలి

### అదనపు కలెక్టర్ అమిత్



**మిర్యాలగూడ నవభూమి, మే 23:-** పేద విద్యార్థులకు శిక్షణ ద్వారా నాణ్యమైన విద్యానందించాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. మిర్యాలగూడ పట్టణంలోని పిఎంఎస్ఆర్ఐ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మిర్యాలగూడ మండల ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం సబ్ కలెక్టర్ అమిత్ పరిశీలించారు. శిక్షణ జరుగుతున్న విధానంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ పేద విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్, రిసోర్స్ పర్సన్స్ ఉన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో ఉమెన్ ఫర్ ట్రీ

**మిర్యాలగూడ నవభూమి, మే 23:-** మిర్యాలగూడ మున్సిపాలిటీలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పరిచిన అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న అప్పలమ్మ చెరువు దగ్గర ఉమెన్స్ ఫర్ ట్రీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసఫ్ మాట్లాడుతూ చెరువు కింద ఉన్న సంఘ సభ్యులచే మొక్కలు నాటడం, వాటి సంరక్షణ ఆవశ్యత విధానం గురించి తెలిపారు. కార్యక్రమంలో సానిటరీ వెంకటరమణ, మెప్మా టిఎంసి పి.బక్కయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు వెంకటేశ్వర్లు, పార్వతి, రిసోర్స్ పర్సన్స్ జాజుల చంద్రకళ, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# సరస్వతి పుష్కర వేళ - అధిక జన ప్రవాహం

- స్వయంగా ట్రాఫిక్ ను క్రమ బద్ధీకరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పి కిరణ్ ఖరే
- సరస్వతి పుష్కర స్నానాలకు పోటెత్తిన భక్తజనం
- త్రివేణి సంగమంలో వేల సంఖ్యలో భక్తులు పుష్కర స్నానాలు
- అధిక సంఖ్యలో వాహనాల రావడంతో ట్రాఫిక్ జామ్







**కాటారం,మే 23 నవభూమి ప్రతినిధి:** కాళేశ్వరంలో సరస్వతి నదికి జరుగుతున్న పుష్కరాలలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు శుక్రవారం వేల సంఖ్యలో భక్తులు పోటెత్తారు.తెల్లవారుజాము నుండే కాళేశ్వరం చేరుకున్న భక్తులు సరస్వతి పుష్కర ఘాట్ లోని త్రివేణి సంగమములో పుణ్య స్నానాలు ఆచరించారు.మూడు రోజులలో పుష్కరాలు ముగుస్తుండడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర, చత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు కాళేశ్వరానికి తరలివచ్చారు.గోదావరి, ప్రాణహిత నదుల సంగమంలో అంతర్వాహిని సరస్వతి నది పుష్కర పుణ్య స్నానాలు చేస్తూ భక్తులు నదీ జలాలకు పూజలు నిర్వహించారు. పిండ ప్రదానం తో పితృ కర్మలు నిర్వహించారు. మహిళలు ముత్తైదువలు మొంటెల వాయినం ఇచ్చారు.సరస్వతి నదికి చీరె,జాకిటి ముక్క, గాజులు,పసుపు,కుంకుమను సారె ను సమర్పించారు.గోదావరి నది తీరంలో సైకత లింగం చేసి పూజలు నిర్వహించారు.కోటీ వత్తులు లక్ష వత్తులు వెలిగించి శంకరునికి చూపించారు. దీపదానం చేశారు.అరటి దుప్పలలో దీపాలను వెలిగించి నదిలో వదిలారు.అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శించుకుని పూజలు చేశారు. శుక్రవారం ఉదయం నుండి వాహనాలలో భక్తులు కాళేశ్వరం కు చేరుకుంటున్న సమయంలో ట్రాఫిక్ సమస్య నెలకొంది.అన్నారం స్తూపం నుండి వన్ వే గా వాహనాలను మళ్ళించారు.పూసుకుపల్లి గ్రామం నుండి కాళేశ్వరం కు భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు.వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా,రవాణా వ్యవస్థను సమర్ధ వంతంగా నిర్వహించేందుకు కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పర్యటిస్తూ వాహనాలను క్రమ బద్ధీకరి స్తున్నారు.భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి, స్వామివారిని దర్శించుకుంటూ భక్తిభావంతో తీర్థయాత్ర కొనసాగిస్తున్నారు.భద్రత,శానిటేషన్, ఆరోగ్య సదుపాయాల పైన ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా యంత్రాంగం రానున్న మూడు రోజులు భక్తులు రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తోందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.కాళేశ్వరం వచ్చే భక్తుల వాహనాల కు తక్షణమే టోల్ వసూళ్లు నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పంచాయతి అధికారులను ఆదేశించారు.టోల్ వసూళ్ల వల్ల వాహనాలు రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని తెలిపారు. భక్తుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తక్షణమే టోల్ వసూళ్లు నిలిపి వేయాలని,పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని డిపిఓ ను ఆదేశించారు.సరస్వతి పుష్కరాల్లో సత్వర సమాచార సేకరణకు వాకీ టాకీ ల సేవలను వినియోగిస్తున్నారు.సరస్వతి పుష్కరాల సందర్భంగా లక్షలాది భక్తులు త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానాలు చేసేందుకు తరలి వస్తున్నారు.భద్రత,రవాణా,పారిశుద్ధ్యం వంటి అంశాల్లో సమయానికి స్పందన ఇచ్చేందుకు మరియు విపత్తులను వెంటనే అధిగమించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సాంకేతిక సేవలను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలోనే పోలీస్, రెవెన్యూ,వైద్యం,పంచాయతి రాజ్,ఆర్టీసీ, దేవాదాయ,విద్యుత్,డిఆర్డీఓ తదితర శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయాన్ని మెరుగుపరిచేందుకు వాకీ టాకీ లు (వైర్‌లెస్ కమ్యూనికేషన్) సేవలను విస్తృతంగా వినియోగిస్తున్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మరియు ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి,ప్రతి ప్రాంతానికి సంబంధించి అధికారులతో నేరుగా కమ్యూనికేషన్ జరిపేలా ఏర్పాట్లు చేశారు.వాకీ టాకీలు ద్వారా బహిరంగ ప్రదేశాల్లో ఏర్పడే అత్యవసర పరిస్థితులను వెంటనే గుర్తించి,సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు.పుష్కర ఘాట్లు,ట్రాఫిక్ నియంత్రణ ప్రాంతాలు,పార్కింగ్ జోన్లు,ఉచిత వాహన కేంద్రాలు మొదలైన ప్రాంతాల్లో అధికారులకు,సిబ్బందికి వాకీ టాకీలు అందుబాటులో ఉంచి, నిరంతరంగా సమాచారం అందిస్తున్నారు.ఈ సాంకేతిక వినియోగం ద్వారా అప్రమత్తత,వేగవంతమైన స్పందన,సమర్థ వంత మైన నిర్వహణ సాధ్య మవుతోందని అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు తెలిపారు.

# ఆపరేషన్ కగార్ నరమేధం వెంటనే ఆపాలి

- బడా కార్పొరేట్లకు అడవి కట్ట బెట్టేందుకు ఆపరేషన్
- ఎన్ కౌంటర్‌పై సుప్రీం జడ్జితో విచారణ జరిపించాలి
- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, మే 23:-** ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జరుగుతున్న ఆపరేషన్ కగార్ నరమేధంను ప్రభుత్వం వెంటనే ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం నరమేధం సాగిస్తుందని ఆయన వ్యక్తం చేశారు. ఎంతోమంది మావోయిస్టులు చనిపోయారని చెప్పారు. ఆపరేషన్ కగార్ పేరిట సృష్టించే నరమేధాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కగార్ ఆపరేషన్ ను వెంటనే ఆపి అక్కడ ఉన్న మిలిటరీ, పోలీసు బలగాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసుల ప్రజల కోసం పోరాటాలు చేస్తున్న వారిని ప్రభుత్వం దుర్మార్గంగా చంపడం హేయమైన చర్య అన్నారు. చర్చలకు వస్తామని సానుకూలంగా స్పందించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అదేమీ పట్టించుకోకుండా కక్షపూరితంగా ఎన్కౌంటర్ చేయడం సరైనది కాదన్నారు. ఉగ్రవాదులతో ఒక వైపు చర్చిస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. అడవిలో ఉన్నవారు ఆదివాసీ ప్రజల కోసం పోరాడుతున్నారే తప్ప వ్యక్తిగత హింస చేయడం లేదని చెప్పారు. వారిని దేశద్రోహులుగా ఉగ్రవాదులుగా చిత్రీకరించి కాల్చి చంపడం సరైనది కాదన్నారు. అడవిలో ఉన్న సహజ వనరులు ఖనిజ సంపద నిక్షేపాలు కాజేసి బడా కంపెనీలకు అప్పజెప్పడం కోసం ప్రభుత్వం ఈ చర్యలకు దిగిందని విమర్శించారు. కాశ్మీర్ లో 27 మంది పర్యాటకులను ఉగ్రవాదుల హత్య చేస్తే హత్య చేసిన ఉగ్రవాదులను కేంద్రం ఇప్పటివరకు పట్టుకోలేదని, ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనపరచుకోలేదని, ఏం సాధించారని యుద్ధం ఆపేశారని ప్రశ్నించారు. దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్ పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎన్కౌంటర్ విషయాలను ప్రజలకు, అఖిలపక్షానికి వివరించాలని, పార్లమెంట్లో చర్చించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం ఒన్, టూ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, వినోద్ నాయక్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, నాయకులు కృష్ణయ్య పాల్గొన్నారు.

# మీ నిర్లక్ష్యం మరొకరికి శాపం కాకూడదు

**రామవరం, నవభూమి:**రోడ్డు ప్రయాణాల్లో రహదారి భద్రతా నియమాలు పాటించడం మనకు, మనపై ఆధారపడ్డ కుటుంబానికి ఎంతో క్షేమం అని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లీ కొడుకు మృతి చెందిన నేపథ్యం లో "అయ్య బాబోయ్ బొగ్గు టిప్పర్లు" అంటూ గురువారం నమస్తే తెలంగాణ వెబ్ ఎడిషన్‌లో వచ్చిన వార్తకు స్పందించి శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని 5 ఇంక్లైన్ లో బొగ్గు రవాణా చేసే టిప్పర్ డ్రైవర్లతో లారీ అసోసియేషన్ కార్యాలయంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. లారీ ఓనర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి డ్రైవర్ కి లైసెన్సు ఉన్నదా లేదా గమనించాలని, లారీని కండిషన్‌లో ఉంచుకోవాలని, డ్రైవర్లు ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు.అతివేగం అసలే వద్దని, మీ నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయని, అందులో మీ కుటుంబం కూడా ఇబ్బంది పడుతుందన్నారు. అతివేగం ప్రమాదకరం అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని, ముఖ్య కూడళ్ల వద్ద చూసి వాహనాన్ని నడపాలని, ఇన్సెంటివ్‌కు ఆశపడి వేగంగా నడిపి జనాల ప్రాణాలు తీయొవద్దని హెచ్చరించారు. కొందరు డ్రైవర్లు క్లీనర్లకు లారీలను అప్పజెప్పుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా ఓవర్ టేక్ చేస్తున్న సమయంలో చాలా జాగ్రత్తలు పాటించాలని, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, టూ టౌన్ ఎస్ఐ కిశోర్, లారీ ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.




## ఆర్థిక సహాయం అందించిన వర్కింగ్ జర్నలిస్టు కమిటీ సభ్యులు



**మంగపేట, మే 19(నవభూమి):**మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన తెలంగాణం రిపోర్టర్ బోడ ప్రవీణ్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి 25కేజీల బియ్యం, నాలుగు వేల రూపాయలను మంగపేట వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం సభ్యులు హాజరై రిపోర్టర్ ప్రవీణ్ కు అందజేశారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం కల్పించి మృతుని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు కటుకూరి సాంబశివరావు,ఉపాధ్యక్షులు స్నేహ కుమార్, ప్రధాన కార్యదర్శి పోలసాని శ్రీనివాస్ రెడ్డి, జానపట్ల జయరాజు,అజరుద్దీన్,సురేందర్, మైపా శంకర్, ఉగ్గుమల్ల గణేష్, గడ్డం ప్రశాంత్, సంతోష్ ఉన్నారు.

## సోమన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తొర్రూర్ మార్కెట్ డైరెక్టర్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి



**పాలకుర్తి నవభూమి మే 23** జనగామ జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన కోరిన కోర్కెలు తీర్చే స్వయంభు శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలను వేద పండితులు మత్తం గజం నాగరాజ్ శర్మ మహబూబాబాద్ జిల్లా,తొర్రూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమండ్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం తిరుపతి రెడ్డికి,పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ కి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణ మధ్య స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు అందజేశారు.నూతన వాహన కొనుగోలు చేసిన హనుమండ్ల తిరుపతి రెడ్డి స్వామి వారి ఆలయ ప్రాంగణంలో పండితులు నూతన వాహనానికి వాహన పూజలు నిర్వహించారు.

## గ్రామ పాలన అధికారి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం



**కూకట్‌పల్లి, మే 23, (నవభూమి ప్రతినిధి) :** గ్రామ పాలన అధికారి పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లిలోని మహిళా డిగ్రీ కళాశాలలో పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ పరీక్షకు జిల్లాలోని అర్హత సాధించిన 52 మంది విఆర్వోలు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి ఉదయం 9:30 నుంచి 10:00 గంటల లోపు రావాలని కోరారు. అనంతరం వచ్చే ఎంట్రీకి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎటువంటి సందేహాలున్నా అభ్యర్థులు టోల్ ఫ్రీ నంబర్ 7337209900 ద్వారా సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు.

## పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు : అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు

**బోనకల్లు, నవభూమి:** పశువుల రవాణా విషయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా బోనకల్లు-మధిర క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమ రవాణాను నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో 24ఐ7 నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పశువులను రవాణా చేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.నిబంధనలు విరుద్ధంగా అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పౌరులకు సూచించారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకుని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకు రావొద్దని కోరారు. సరిహద్దు చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేయనున్నట్లు వెల్లడించారు.

నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
గురువారం
06 । మార్చి 2025

# కూకట్‌పల్లిలో పల్మనాలజిస్ట్‌కు కోవిడ్ 19 పాజిటివ్



**కూకట్‌పల్లి, మే 23, (నవభూమి ప్రతినిధి) :** కూకట్‌పల్లిలోని వివేకానంద నగర్‌లో నివసించే ఒక పల్మనాలజిస్ట్‌కు కోవిడ్ 19 పాజిటివ్ కేసు నమోదైనదిగా ధృవీకరించబడింది. ఈ విషయాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమా గౌరి మాట్లాడుతూ.. కోవిడ్ పాజిటివ్‌గా తేలిన వ్యక్తి ఐదు రోజుల పాటు ఐసోలేషన్‌లో ఉన్నట్లు తెలిపారు. కాంటాక్ట్ ట్రేసింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత వారి కుటుంబ సభ్యులు మరియు సన్నిహితుల్లో ఎలాంటి లక్షణాలు గుర్తించబడలేదన్నారు. ప్రస్తుతం ఆ వ్యక్తికి ఎలాంటి లక్షణాలు లేవని, పూర్తిగా కోలుకున్నారని అధికారులు పేర్కొన్నారు. అయితే, నిర్దిష్ట నియంత్రణ చర్యలను కొనసాగించాలన్న సూచనలు వారికి ఇవ్వబడ్డాయని తెలిపారు. కాగా వైద్య అధికారుల పర్యవేక్షణలో కుటుంబ సభ్యులు ఉన్నారన్నారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందన్నారు. జ్వరం లేదా కోవిడ్ లక్షణాలు కనిపించిన వారు వెంటనే ఆరోగ్య శాఖకు సమాచారం అందించాలని సూచించారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఏ పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని భరోసా ఇచ్చారు. ప్రజలు కోవిడ్ లక్షణాలు ఉన్నప్పుడు తమకు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు లేదా పల్లె దవాఖానాలను సంప్రదించాలన్నారు.

## మైనర్ బాలికపై పెంపుడు తండ్రి అత్యాచారం

### నిందితుడి అరెస్ట్ -రిమాండ్

**మేడ్చల్ మే- 23:(నవభూమి ప్రతినిధి)** 13సంవత్సరాల మైనర్ బాలిక పై పెంపుడు తండ్రి అత్యాచారానికి పాల్పడిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. మేడ్చల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మున్సిపాలిటీ గిర్మాపూర్ కు చెందిన తలారి శ్రీకాంత్ (28)ను8సంవత్సరాల క్రితం బాధితురాలు తల్లి రెండవ వివాహం చేసుకుంది.వారు కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.బాధితురాలికి ఏడు,నాలుగు సంవత్సరాలు గల ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు.కాగా పెంపుడు తండ్రి శ్రీకాంత్ మైనర్ బాలికపై కన్నేసి లైంగికంగా అనుభవించాలనినిర్ణయించుకున్నాడని పోలీసులు తెలిపారు. అప్పటినుండి బాలిక ప్రైవేటు భాగాలను తాకుతూ క్రూరమైన ఆనందాన్ని పొందేవాడని తెలిపారు.అదును కోసం ఎదురుచూస్తున్న అతనికి జనవరి 2025లో సదరు బాలిక ఆరోగ్య సమస్యల కారణంగా పాఠశాలకు వెళ్లలేదు.దీంతో పని నుండి ఇంటికి తిరిగివచ్చి భార్యను పనికి పంపి,ఇద్దరు తన పిల్లలను స్కూల్ పంపి అరుపులు ఎవరికి వినపడకుండా నోటిని మూసి బలవంతంగా ఆమెపై లైంగిక అత్యాచారం చేశాడని పోలీసులు తెలిపారు.ఈ విషయాన్ని ఎవరికి చెప్పవద్దని చెబితే చంపేస్తానని బెదిరించాడని,దీంతో బాలిక ఎవరికి చెప్పలేదని పోలీసులు తెలిపారు. అప్పటినుండి అదును చూసి బాలికపై అనేకసార్లు అత్యాచారం చేశాడని తెలియజేశారు.మే 21వ తేదీన బాలిక కడుపు నొప్పిగా ఉందని చెప్పడంతో తల్లి,అత్త మేడ్చల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ బాలిక గర్భవతిని నిర్ధారణ అయ్యింది.దీంతో అనుమానం వచ్చి వారు శ్రీకాంత్ ను నిలదీయడంతో ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని మళ్లీ బెదిరించాడన్నారు.ఈ మేరకు బాలిక గురువారం మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుతో చేయడంతో పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి జ్యుడిషియల్ కస్టడీ కోసం కోర్టులో హాజరుపరిచినట్లు పేర్కొన్నారు.

## ఘనంగా రాందేవ్ రావ్ ఆసుపత్రి సీఈవో యోబు జన్మదిన వేడుకలు






**కూకట్‌పల్లి, మే 23, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి రాందేవ్ రావ్ ఆసుపత్రి సీఈవో యోబు జన్మదిన వేడుకలు ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పాల్గొని యోబును శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి సీనియర్ జర్నలిస్టు, ఉద్యమకారుడు విద్యా వెంకట్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, రామారావు, సముద్రాల కిరణ్, రాకేష్, స్థానిక రాజకీయ నాయకుడు మేకల మైఖేల్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఈవో యోబు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు

## కూకట్‌పల్లిలో జనసేన క్రియాశీలక సభ్యత్వ కార్డుల పంపిణీ

### పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు

**కూకట్‌పల్లి, మే 23, (నవభూమి ప్రతినిధి) :** జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర క్రియాశీలక సభ్యత్వ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించబడింది. నియోజకవర్గ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్‌చార్జ్ శంకర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యులకు ఐడీ కార్డులను అందజేశారు. ఈ సమావేశానికి టిటిడి బోర్డు సభ్యుడు మహేందర్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అందించిన సందేశాన్ని నేతలు కార్యకర్తలకు ఆయన వివరించారు. అనంతరం శంకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లాల ఇన్‌చార్జులు, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.





### సరస్వతి పుష్కరాలలో పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను

# తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నాయకులు

◆ కాటారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల విమర్శలు







**కాటారం,మే 23 నవభూమి ప్రతినిధి:** సరస్వతి పుష్కరాల నిర్వహణలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక కమాన్ పూర్ మాజీ జడ్పీటిసి పుట్ట మదూకర్ ప్రెస్టేషన్లో పిచ్చి పిచ్చిగా మాట్లాడు తున్నారని శుక్రవారం కాటారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి సారి జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మంథని నియోజకవర్గం, మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దగ్గరుండి అన్నీ తానై భక్తులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా తగు జాగ్రత్తలు తీసు కుంటూ జిల్లా యంత్రాంగంతో ప్రణాళికలు రూపొందిస్తూ భక్తులచే మన్ననలు పొందడం ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి పుట్ట మధుకర్ ఓర్వలేక పోతున్నాడని విమర్శించారు.గురువారం రోజున కాళేశ్వరం పుష్కర స్నానానికి వచ్చిన కమాన్ పూర్ మాజీ జడ్పీటిసి సభ్యుడు,అక్కడ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్లు,చలువ పందిళ్లు,ఘాట్లకు వెళ్లే రోడ్లు,టెంట్ సిటీ,పారిశుద్యం, మెడికల్ సౌకర్యాలు,పుష్కర ఘాట్ల వరకు ఉచిత బస్ సౌకర్యం,వేరు వేరుగా పార్కింగ్ ఏర్పాట్లు,పోలీస్ రక్షణలో ఎంతో ఘనంగా,పటిష్టంగా నిర్వహి స్తుంటే పుష్కరాల కోసం కాళేశ్వరానికి లక్షలాదిగా తరలి వస్తున్న భక్తులను చూసి పిచ్చెక్కిపోయిన డూప్ బహుజన వాది పుట్ట మదూకర్ అని ఆరోపించారు.అక్కడ ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా కనబడగానే కాలేశ్వరంలో సౌకర్యాలను చూసి రాను రాను మంథని నియోజకవర్గంలో నాకు రాజకీయ భవిష్యత్ ఉండదేమో అనుకుని ఈ సరస్వతి పుష్కరాలు ఇంత ఘనంగా నిర్వహిస్తే మళ్ళీ ప్రస్తుత రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు మంథని నియోజకవర్గ ప్రజలు మళ్ళీ ఐదు పర్యాయాలు మంథని ఎమ్మెల్యే గా అవకాశం ఇస్తారేమో నా పరిస్థితి ఏంటి అనే అభద్రతా భావం తో,మొన్న ఓడిపోయిన ప్రేస్టేషన్ లో మీడియా కనబడగానే పిచ్చి లేచిన వ్యక్తిగా ప్రవర్తిస్తూ మాట్లాడినట్లు కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు.ఆ ప్రేస్టేషన్ లో ఒక సీనియర్ మహిళ ఐఎఎస్ అధికారి దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని మహిళ అని చూడకుండా విచక్షణ కోల్పోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడినట్లు విషయమై నియోజకవర్గంలోని మహిళలందరూ మాజీ జడ్పీటీసీ ని నిలదీయాలని ఎక్కడి కక్కడే కేసులు పెట్టాలని పిలుపునిచ్చారు.డూప్ బహుజన వాది కమాన్ పూర్ మాజీ జడ్పిటిసి సభ్యుని అదృష్టం ఎందుకంటే సరస్వతి పుష్కరాల లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కాశీలో ఇచ్చే గంగా హారతి ఇచ్చే పండితులను కాశీ నుండి తీసుకు వచ్చి మొదటి సారి తెలంగాణ రాష్ట్రంలో అది మన కాళేశ్వరం లో సరస్వతి నది హారతి నిర్వహిస్తున్నారు.సరస్వతి నది హారతిని కమాన్ పూర్ మాజీ జడ్పిటిసి సభ్యుడు చూడలేదు.నది హారతి చూస్తే బట్టలు చింపుకును కావొచ్చు అతన్ని నిన్న బట్టలు చింపుకోకుండా వర్షం కాపాడిందనే చెప్ప వచ్చునని తీవ్రంగా విమర్శించారు.2014 లో బహుజన వాదం ముసుగులో టిఆర్ఎస్ (దొరల) పార్టీ నుండి డూప్ బహుజన వాది మంథని ఎమ్మెల్యేగా అయిన తర్వాత మంథని నియోజక వర్గంలో వివిధ కారణాలతో ప్రత్యక్షంగా మీ పార్టీ నాయకులు పరోక్షంగా మీరు నలుగురు దళితులను హత్య చేశారని ఆరోపించారు.జాడి కవిరాజు(మహ ముత్తారం),మంథన మధుకర్(కానాపూర్),శీలం రంగయ్య(రంగయ్యపల్లి),రెవెల్లి రాజబాబు (మల్లారం) ఆయా మృతుల కుటుంభ సభ్యులకు ఎన్ని లక్షల ఎక్సగ్రెసియా ఇచ్చావో కమాన్ పూర్ మాజీ జడ్పిటిసి సభ్యుడు డూప్ బహుజనవాది సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.భారత దేశంలో అత్యున్నత సర్వీస్ ఐఏఎస్,అలాంటి ఒక సీనియర్ మహిళ ఐఏఎస్ అధికారిణి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కమాన్ పూర్ మాజీ జడ్పిటిసి పుట్ట మధుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.మహిళ ఐఏఎస్ అధికారి పై అనుచిత వాఖ్యలు చేసినదానికి మంథని నియోజక వర్గం లోని మహిలంతా తీవ్రంగా ఖండించాలని కోరారు.సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దండు రమేష్,కోట రాజబాబు, వేమునూరి ప్రభాకర్ రెడ్డి,పంతకాని సమ్మయ్య,చీర్ల తిరుపతిరెడ్డి,చీమల సందీప్,విలాస్ రావు,భూపెల్లి రాజు,ఓన్న వంశవర్ధన్ రావు,గద్దె సమ్మిరెడ్డి కుంభం రమేష్ రెడ్డి,కడారి విక్రమ్,చీటూరి మహేష్ గౌడ్, నాయిని శ్రీనివాస్,బొప్పారం కు చెందిన జూకంటి రమేష్,దోమల సమ్మయ్య,ఆత్మకూరి కుమార్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో ప్రక్షాళన జరగాలి

◆ నకిలీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి
◆ సూర్యాపేట వైద్య రంగానికి ఏ రోగం వచ్చింది
◆ చర్చా వేదిక లో వక్తల డిమాండ్



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-** సూర్యాపేట జిల్లా కేంద్రంలో వైద్య రంగంలో ప్రక్షాళన జరగాలని, నకిలీ డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో సూర్యాపేట వైద్య రంగానికి ఏ రోగం వచ్చింది.చర్చా వేదిక జయశంకర్ మానవ వనరుల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు,ఐఎంఏ సభ్యులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు,ప్రజా సంఘాలు పాల్గొని మాట్లాడారు.పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు, ఆపిల్ స్కానింగ్ సెంటర్ ల పై తనిఖీలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయని అన్నారు.పేద అమాయక ప్రజలే లక్ష్యం గా నకిలీ డాక్టర్ లు, అర్హత లేని రేడియాలజిస్ట్ లతో స్కానింగ్ సెంటర్ లు నిర్వహించడం ఈ తతంగం అంతా ఆలస్యంగా వెలుగు లోకి రావడం నకిలీ డాక్టర్ లతో నిర్వహిస్తున్న ఆస్పత్రులను, ఆపిల్ స్కానింగ్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీజ్ చేయడం ప్రజల చైతన్యం ఫలితమే నని అభిప్రాయ పడ్డారు.ఇప్పటి వరకు అనుమతులు లేకుండా, రిజిస్ట్రేషన్ లేకుండా పలు ఆస్పత్రులను మెడికల్ మాఫియా డబ్బులు సంపాదనే ధ్యేయంగా నిర్వహిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడారని ఇక వారి ఆటలు సాగవని తెలిపారు.తెలంగాణ మెడికల్ కౌన్సిల్,ఐఎంఏ అనుమతి లేకుండా నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జర్నలిస్ట్ లు,ప్రజా సంఘాలు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు,ఏఎంఏ పోరాటం, నకిలీ ల ఉదంతం బాగోతాలను బహిర్గతం చేయడం తోనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పై బదిలీ వేటు పడటం హర్షణీయమని చెప్పారు.పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తు నకిలీ డాక్టర్ లతో ప్రైవేట్ ఆస్పత్రులను నిర్వహిస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక నుంచి నకిలీ డాక్టర్ ల బెడద లేకుండా పేద ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రజా చైతన్యం దిశగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇదే విధానాన్ని కొనసాగించాలని పలువురు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో జయశంకర్ మానవ వనరుల అభివృద్ధి వేదిక సూర్యాపేట ప్రతినిధులు కుంట్ల ధర్మార్జున్,తండు నాగరాజు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ రాజీవ్, ఐఎంఏ అధ్యక్షులు ఆనంద్ దాండ్గే, సీనియర్ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, సైకియాట్రిస్ట్ వైద్యులు డాక్టర్ శిరీష, కార్యదర్శి రమేష్ నాయక్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు ఐతబోయిన రాంబాబు,బంటు కృష్ణ, రాపర్తి మహేష్, ఉయ్యాల నరసయ్య, మల్లికార్జున్, దుర్గం, బాలు, తండు వెంకటేష్ గౌడ్, రెడ్డి బిక్షం రూథర్, మామిడి శంకర్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మ గాని వినయ్, సూర్యాపేట పూర్వ మిత్ర మండలి అధ్యక్షులు బయ్య మల్లికార్జున్, సిపిఎం న్యూడెమోక్రసీ జిల్లా అధ్యక్షులు మండారి డేవిడ్ కుమార్, డిటిఎఫ్ జిల్లా నాయకులు రేపాక లింగయ్య, ప్రజా సంఘాల నాయకులు నవిలే ఉపేందర్, ముద్ద బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### స్వామినాథన్ కమిషన్

# సిఫార్సులు అమలు చేయాలి

◆ సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి మార్గం..!

**పాలకుర్తి నవభూమి మే 23** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను గ్రామంలో రెండో రోజు సీపీఎం శిక్షణ తరగతులకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న అధ్యక్షత వహించగా,సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి శుక్రవారం ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ నిర్మాణం క్లాస్ బోధించారు.భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర జిల్లా కమిటీ సభ్యులు బి.చందు నాయక్ బోధించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ..దేశంలో నెలకొన్న రైతు ఆత్మహత్యలు వ్యవసాయ సంక్షోభం పరిష్కారం కోసం యూపీఏ వన్ ప్రభుత్వం నియమించిన స్వామినాథన్ కమిషన్ 2006లో నివేదిక కేంద్ర ప్రభుత్వం కు అందించి 20 సంవత్సరాలు అవుతున్న అమలుకు నోచుకోలేదు అన్నారు.స్వామినాథన్ కమిషన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చు పరిగణంలోకి తీసుకొని పంటల ధరలు నిర్ణయం చేయాలని,కేంద్ర ప్రభుత్వం భూమి కౌలు కుటుంబ సభ్యుల శ్రమ పెట్టుబడి పై వడ్డీ మొదలగు అంశాలు ఉత్పత్తి ఖర్చు నుంచి ధరలు నిర్ణయం చేసి, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ధరలు నిర్ణయం చేస్తామని రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ 02 నుంచి అమలు చేయనున్న భూభారతి చట్టం రైతుల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు.జిల్లాలో గతంలో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలన్నారు.రైతులకు సరఫరా చేసే విత్తనాలు కల్తీ విత్తనాలను అరికట్టాలని.ప్రైవేటు విద్యాసంస్థలు అధిక ఫీజులను అరికట్టి,ప్రభుత్వ స్కూల్స్ లో సరైన సౌకర్యాలు కల్పించాలని వారు అన్నారు.అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, నాయిని శ్రీను, కోడగాని మల్లేష్, బి కుమార్, తోటకూరి శాంతమ్మ, బచ్చుశ్రీలత, కందుల స్వప్న, గడ్డి వెంకటమ్మ, తోటరాజు, జక్కుల శోభన్ బాబు, గోగుల సోమ నరసయ్య, బిక్షపతి, ఐలయ్య, కొనకటి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హెచ్.ఏ.ఎల్ కార్మికుడు సింగూరి ప్రసాద్ బాబు పదవి విరమణ



**కూకట్‌పల్లి, మే 23, (నవభూమి ప్రతినిధి) :** హెచ్.ఏ.ఎల్ లో పని చేస్తున్న కార్మికుడు సింగూరి ప్రసాద్ బాబు పదవి విరమణ సందర్భంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హెచ్.ఏ.ల్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన పదవి విరమణ మహెూత్సవ కార్యక్రమానికి టూల్ రూమ్ డిపార్ట్మెంట్ కార్మికులు శాలువాతో సత్కరించి పూలమాల తో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ భారత దేశానికి సేవాలందిస్తున్న త్రివిధ దళలలకు ఎయిర్ క్రాఫ్ట్ అందిస్తున్న హెచ్.ఏ.ఎల్ పరిశ్రమల లో కార్మికుడు పనిచేసినందుకు దేశానికి సేవ చేసే అవకాశం దొరికినందుకు గర్వపడుతున్నానని తెలిపారు. హెచ్.ఏ.ల్ లో పని చేస్తున్న కార్మికుడు సింగూరి ప్రసాద్ బాబు పదవి విరమణ కార్యక్రమం 43 సంవత్సరాలు హెచ్.ఏ.ల్ పరిశ్రమలో కార్మికుడిగా పని చేశారు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో హెచ్.ఏ.ల్ చీఫ్ మేనేజర్ రమేష్ బాబు, సీనియర్ మేనేజర్ రాజా ప్రశాంత్, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, క్రాంతికుమార్, నవీన్, ముజీబ్, సత్యనారాయణ, చలం, సుదర్శన్, శ్రీకాంత్, శివ, రవిసుందర్, రాజ్ కుమార్ గౌడ్, లక్ష్మణ్ రాజు, సతీష్, విద్యాసాగర్, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ వెంకటేశ్వరరావు

**మహాముత్తారం మే23 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ వెంకటేశ్వరరావు పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ములుగుపల్లి గ్రామానికి చెందిన వేముల రాజయ్య కూతురు రమ్య వివాహంలో మరియు దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన చీటి చంద్రయ్య పటేల్ కూతురు సుప్రియ వివాహ వేడుకల్లో వెంకటేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మంథనిలోని ఏఎల్ఆర్ కన్వెన్షన్ హాల్లో తమ బంధువు మధుసూదన్ రావు అన్నయ్య మ్యారేజ్ లో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

